వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనసేత్రం
Follow
పేజీలు 10
మంగళవారం, డిసెంబరు 2, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## మసాలా బాండ్ కేసులో కేరళ సీఎంకు ఈడీ నోటీస్



తిరువనంతపురం, డిసెంబర్ 1: 'మసాలా బాండ్' కేసులో కేరళ సీఎం పినరయి విజయన్‌కు ఈడీ నుంచి రూ.466 కోట్ల షోకాజ్ నోటీస్ జారీ అయ్యింది. ఆయనతోపాటు ఆ రాష్ట్ర మాజీ ఆర్థికమంత్రి థామస్ ఐజాక్, సీఎం ముఖ్య కార్యదర్శి కేఎం అబ్రహంలకు 'ఫెమా చట్టం' కింద కొద్ది రోజుల క్రితం నోటీసులు జారీ చేసినట్టు ఈడీ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో ఓ వైపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతుండగా ఈ పరిణామం చోటుచేసుకోవటం రాజకీయ దుమారం రేపింది. వచ్చే ఏడాది కేరళ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో 'మసాలా బాండ్' కేసు విపక్షాల చేతికి ఓ అస్త్రంగా మారనున్నది. ఈడీ నోటీసులు.. ఎన్నికల్ని ప్రభావితం చేసేందుకు వేసిన ఎత్తుగడగా ఎల్డీఎఫ్ కూటమి పేర్కొన్నది.



జీహెచ్ఎంసీలోకి

27 శివారు పట్టణాల విలీనానికి

## గవర్నర్ గ్రీన్ సిగ్నల్

27 శివారు పట్టణాల విలీనం ఆర్డినెన్స్‌పై గవర్నర్ ఆమోదం

20 మునిసిపాలిటీలు ం 7 కార్పొరేషన్లు జీహెచ్ఎంసీ పరిధిలోకి

సాంకేతిక అంశాల పరిశీలనతో గెజిట్ జారీకి స్వల్ప ఆలస్యం

10 నెలల క్రితం జరిగిన పాలక మండళ్ల తీర్మానాలు పునర్‌సమీక్ష

విలీనానికి జీహెచ్ఎంసీ పాలకమండలి ఇప్పటికే ఆమోదం

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిని విస్తరించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన కీలక ఆర్డినెన్స్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో ఓఆర్ఆర్ పరిధిలోని 20 మునిసిపాలిటీలు మరియు 7 మునిసిపల్ కార్పొరేషన్లు అధికారికంగా జీహెచ్ఎంసీ పరిధిలో కలవడానికి

(మిగతా 2వ పేజీలో)

# 2047లో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమల ఆసక్తి

పరిశ్రమలు, సేవలు, వ్యవసాయం వంటి రంగాల్లో పెట్టుబడి ఆహ్వానం

2023లో ఊరు గెలిచాం - ఇప్పుడు రచ్చలో విజయాన్ని సాధించాలని సీఎం సూచన

ప్రభుత్వానికి తోడుగా నడిచేవారినే సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని విజ్ఞప్తి

కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతలతో సహా అనేక పనులకు పునాది



మహబూబ్‌నగర్: తెలంగాణను ప్రపంచంలో ఆదర్శ రాష్ట్రంగా నిలపడానికి చేస్తున్న సంకల్పాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. 2034 నాటికి రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. ఈ లక్ష్యాల దిశగా డిసెంబర్ 8, 9 తేదీల్లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పరిశ్రమలు, సేవ, వ్యవసాయం మొదలైన అనేక రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ రెండేళ్ల ప్రజా పాలన -విజయోత్సవాల్లో భాగంగా సోమవారం మక్తల్‌లో ఏర్పాటు చేసిన భారీ ప్రజాసభలో ఆయన ప్రసంగించారు.

**"ఆ పెద్దాయన ప్రజల కష్టాలను తీర్చలేదు"**

'ఒకవైపు కేసీఆర్ చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పును తీర్చుతున్నా మరోవైపు సంక్షోభంలో ఉన్న తెలంగాణను తిరిగి సవ్యదారిలో నడిపిస్తున్నాం. పాలమూరు ప్రజలు ప్రేమిస్తే ప్రాణం ఇస్తారు, మోసం చేస్తే శిక్ష తప్పదు. 2009లో తెలంగాణ ఉద్యమ సమయంలో ఓ పెద్ద నేత ఎంపీగా వచ్చి, రాష్ట్రం వస్తే ప్రాజెక్టులు పూర్తి అవుతాయని ప్రజలకు హామీ ఇచ్చారు. మొదటి ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చినా%ౌ% పాలమూరు సాగునీటి సమస్యలను పట్టించుకోలేదు. రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేసినా సంగబండలో చిన్న సమస్య పరిష్కారానికి కూడా సహకరించలేదు' అని కేసీఆర్‌ను పరోక్షంగా ఎద్దేవా చేశారు.

**"ఎత్తిపోతలను ఏదైనా చేసి పూర్తి చేస్తాం"**

'పాలమూరు ప్రజలు నన్ను ఆశీర్వదించి సీఎంగా నిలబెట్టడంతో మంత్రుల సహకారంతో కల్వకుర్తి ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చాం. పాలమూరు%-%రంగారెడ్డి ఎత్తిపోతల్లో భూ నష్టంవల్ల

(మిగతా 2వ పేజీలో)



## హైదరాబాద్‌లో అజయ్‌దేవ్‌గన్ ఫిల్మ్‌సిటీ

'వంతారా కన్జర్వేటరీ'పై రిలయన్స్ ఆసక్తి

రూ.3 వేల కోట్లతో

'ఫుడ్‌లింక్'3 అత్యాధునిక హొటళ్లు

గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఒప్పందాలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వినోదం, పర్యాటక రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు దేశ, విదేశాల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ సదస్సులోనే పలు కీలక ఒప్పందాలు కూడా కుదరనున్నాయి. బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి ఫిల్మ్ సిటీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుని సంతకాలు చేయనున్నారు. ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ కూడా తెలంగాణలో

(మిగతా 2వ పేజీలో)



## ఎస్ఐఆర్ చర్చపై విపక్షాల పట్టుబాటు

లోక్‌సభలో వరుస వాయిదాలు.. మొదటి రోజే నినాదాల హోరు

పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టిన సీతారామన్

ఆందోళన మధ్యే బిల్లులకు ఆమోదం.. రాజ్యసభలోనూ అదే స్థితి

చర్చకు సమయం కావాలని కేంద్రం స్పష్టం

డిప్యూటీ చైర్మన్‌గా రాధాకృష్ణన్ తొలి రోజు

న్యూఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమైన వెంటనే విపక్షాల ఆందోళనలతో తొలిరోజు నుంచే లోక్‌సభలో ఉద్రిక్తత నెలకొంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అంశంపై చర్చ జరపాలని విపక్షాలు గట్టిగా పట్టుబట్టగా, స్పీకర్ నిరాకరించటంతో సభలో నినాదాలు మార్మోగాయి. దీంతో సభను పలుమార్లు వాయిదాపెట్టాల్సి వచ్చింది. ఉదయం జాతీయగీతంతో ప్రారంభమైన సమావేశాలు, మాజీ సభ్యులకు నివాళులు అర్పించిన వెంటనే ప్రశ్నోత్తరాల దశకు వెళ్లాయి. అయితే కాంగ్రెస్, తృణమూల్, సమాజ్‌వాదీ పార్టీ తదితర విపక్ష ఎంపీలు తమ స్థానాల్లోనుంచి లేచి ఎస్ఐఆర్ చర్చను డిమాండ్ చేస్తూ నినాదాలు చేయడంతో సభాకార్యకలాపాలు అంతరాయమయ్యాయి. స్పీకర్ ఓమ్ బిర్లా పలుమార్లు విజ్ఞప్తి చేసినా విపక్షాలు వెనక్కి తగ్గలేదు. "పార్లమెంట్ ప్రజాస్వామ్య దేవాలయం. తొలి రోజే నినాదాలతో అడ్డుకోవద్దు" అని స్పీకర్ కోరినా పరిస్థితి మారలేదు. దీంతో మొదట మధ్యాహ్నం 12 గంటలకు, తర్వాత మరోసారి 12 నిమిషాల్లోనే, అనంతరం మళ్లీ 2 గంటలకు సభ వాయిదాపడింది. ఈ మధ్యలో, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ డ్యూటీలు, పాన్ మసాలాపై

(మిగతా 2వ పేజీలో)

## రైతుబంధు, రుణమాఫీపై కుట్ర

రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్

రేవంత్ సర్కార్ రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని హరీశ్ విమర్శ

రైతుబంధును ఒకే పంటకు కుదించే కుట్ర చేస్తున్నారని మండిపాటు

సోయా, మక్క రైతుల ఖాతాల్లో 48 రోజులైనా డబ్బులు జమ కాలేదని ఆరోపణ



"ఖాజాగూడ చెరువు భూమిలో

## 8 టవర్లపై హైకోర్టు నోటీసులు"

ఎఫ్‌టీఎల్ పరిధిలో

అక్రమ నిర్మాణాలపై హైకోర్టు సీరియస్

ప్రభుత్వం-బిల్డర్లకు నోటీసులు,

4 వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలి

కాంగ్రెస్ ఎమ్మెల్యేల పిటిషన్‌పై విచారణ

27 ఎకరాల ప్రభుత్వ భూమిపై

8 భారీ టవర్లు నిర్మాణం ఆరోపణ



# హిల్ట్ పాలసీ సొంత భూములున్న పరిశ్రమలకు మాత్రమే

లీజులో ఉన్న ప్రభుత్వ భూములకు హిల్ట్ వర్తించదు: మంత్రి దుద్దిళ్ల

బీఆర్ఎస్-బీజేపీవి తప్పుడు ప్రచారం అని విమర్శ

మాజీ ప్రభుత్వ హయాంలో లీజు భూముల అన్యాయ బదిలీలపై ధ్వజం



హైదరాబాద్, డిసెంబర్ 1 : హిల్ట్ పాలసీ విషయంలో లీజు భూములపై కించపరిచే విధంగా ప్రచారం జరుగుతోందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సొంత భూములు కలిగి ఉన్న పరిశ్రమలకే భూ వినియోగ మార్పిడి రుసుము వర్తిస్తుందని, పారిశ్రామిక పార్కులు లేదా ఇతర ప్రాంతాల్లో లీజుకు తీసుకున్న ప్రభుత్వ భూములకు ఈ పాలసీ వర్తించదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాలు తెలిసీ బీఆర్ఎస్, బీజేపీ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓఆర్ఆర్ పరిధిలోని మూడు ప్రధాన పారిశ్రామిక పార్కుల్లో లీజు భూములను అప్పగించడం జరిగినప్పటికీ, ఆ సమయంలో బీజేపీ నేతలు ఎందుకు మౌనం వహించారో ప్రశ్నించారు. సిరీస్ ఫార్మా కంపెనీకి 100 ఎకరాల భూమిని అప్పగించడం కూడా

(మిగతా 2వ పేజీలో)



## భూములపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీ.. గవర్నర్‌కు బీజేపీ ఫిర్యాదు

హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్‌ని అమల్లోకి తెచ్చిన ప్రభుత్వం

హిల్ట్ పాలసీలో వేల కోట్ల రూపాయల కుంభకోణం ఉందని బీజేపీ ఆరోపణ

హిల్ట్ పాలసీ పేరుతో అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు విజ్ఞప్తి

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్-హెచ్ఐఎల్‌టీ) పాలసీపై తెలంగాణ బీజేపీ గవర్నర్‌కు ఫిర్యాదు చేసింది. హిల్ట్ పాలసీ పేరుతో

(మిగతా 2వ పేజీలో)

# కర్ణాటక రాజకీయం..
# సిద్దు, డీకే బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్



బెంగళూరు: కర్ణాటక రాజకీయం ఆసక్తికరంగా మారింది. కర్ణాటక కాంగ్రెస్‌లో అధికార పంపిణీపై ట్విస్టుల మీద ట్విస్టులు కొనసాగుతున్న వేళ మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను (%ాఅఃఎుఖుతీుుఖుఖుష్ర%) మంగళవారం బ్రేక్ ఫాస్టుకు ఆహ్వానించినట్లు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ (%ణఖ ాష్ట్రఅఝుఎబఝుతీ%) వెల్లడించారు. దీంతో, వారిద్దరూ కలవడంపై కొత్త చర్చ మొదలైంది. ఈ విషయాన్ని డీకే సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్..'కర్ణాటక ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం కోసం, మరింత సమన్వయంతో కలిసి పనిచేయడం గురించి మాట్లాడటానికి, ముఖ్యమంత్రిని రేపు బ్రేక్‌ఫాస్ట్‌కి ఆహ్వానించాను' అని రాసుకొచ్చారు. అయితే, గత శనివారమే వీరిద్దరూ సిద్ధరామయ్య ఇంట్లో సమావేశం అయిన విషయం తెలిసిందే. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తమ మధ్య ఎలాంటి అభిప్రాయభేదాలు లేవని ప్రకటించారు. అధిష్ఠానం ఏం చెబితే తామిద్దరం అదే పాటిస్తామని తెలిపారు. ఇక, అంతకుముందు.. అధిష్ఠానం సూచనల మేరకు సిద్ధరామయ్య మూడు రోజుల క్రితం ఉప ముఖ్యమంత్రిని బ్రేక్‌ఫాస్ట్ చర్చకు ఆహ్వానించారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి వర్గం కోరుతున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. కర్ణాటక కాంగ్రెస్, ప్రభుత్వంలో రెండు వర్గాలు ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ తాజా స్పందించారు. సిద్ధరామయ్య, తాను సోదరుల్లా కలిసి ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు. కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో లేదా ప్రభుత్వంలో సిద్ధరామయ్య గ్రూప్ లేదా డీకే శివకుమార్ గ్రూప్ అంటూ ఏమీ లేవని స్పష్టం చేశారు. మీడియా మాత్రం కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో గ్రూప్‌లు ఉన్నట్లు ప్రచారం చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా ఒత్తిడి వల్లే తాము ఇటీవల బ్రేక్‌ఫాస్ట్ చర్చలు జరిపామని తెలిపారు.

# ఖాజాగూడ చెరువు
# భూమిలో 8 టవర్లపై హైకోర్టు నోటీసులు

**ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైకోర్టు సీరియస్**

**ప్రభుత్వం-బిల్డర్లకు నోటీసులు, 4 వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలి**

**కాంగ్రెస్ ఎమ్మెల్యేల పిటిషన్‌పై విచారణ**

**27 ఎకరాల ప్రభుత్వ భూమిపై 8 భారీ టవర్లు నిర్మాణం ఆరోపణ**

**రెవెన్యూ అధికారులపై కుట్ర ఆరోపణలు**

**హైడ్రాకు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదని పిటిషనర్లు గోడు**

**భూమి విలువ సుమారు 8 వేల కోట్లు అని వాదన**

**బిల్డర్ల వాదన: ప్రభుత్వం అనుమతితోనే భూబదిలీ, నిర్మాణాలు**



హైదరాబాద్, డిసెంబర్ 1 : ఖాజాగూడ చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) పరిధిలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి భారీ టవర్లు నిర్మిస్తున్నారన్న ఆరోపణలపై హైకోర్టు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత బిల్డర్లకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ ఏడాది మే నెలలో నాలుగు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ు అనిరుధ్‌రెడ్డి (జడ్చర్ల), యెన్నం శ్రీనివాస్‌రెడ్డి (మహబూబ్‌నగర్), మురళీనాయక్ భూక్యా (మహబూబాబాద్), కూచుకుల్ల రాజేశ్‌రెడ్డి (నాగర్‌కర్నూల్) ు ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామ పరిధిలోని పాత సర్వే నెంబర్లు 119, 122, కొత్త సర్వే నెంబర్ 27లో ఉన్న 27.18 ఎకరాల ప్రభుత్వ భూమిపై బెవర్లీ హిల్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, డీఏజీపీఏ పొందిన సోహిని బిల్డర్స్‌తో కలిసి 47 అంతస్తుల చొప్పున ఎనిమిది భారీ టవర్లు నిర్మిస్తున్నారని పిటిషనర్లు ఆరోపించారు. ఈ భూమిని రెవెన్యూ అధికారులు బిల్డర్లకు బదిలీ చేయడం చట్టవిరుద్ధమని, ప్రయివేటు వ్యక్తులతో కుమ్మక్కై కబ్జాకు సహకరించినట్లు వారు అభియోగపెట్టారు. సర్వే నెంబర్లు, స్థల వివరాలతో రెండుసార్లు హైడ్రాకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని పిటిషనర్లు హైకోర్టులో తెలిపారు. భూమి విలువ దాదాపు ?8 వేల కోట్లు ఉండటంతో నిర్మాణాలను వెంటనే ఆపించాలని కోరారు. ఇక బెవర్లీ హిల్స్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ తరపున న్యాయవాది వాదిస్తూ, భూబదిలీ ప్రభుత్వ అనుమతితోనే జరిగిందని, జీహెచ్‌ఎంసీ సహా అన్ని అవసరమైన అనుమతులు పొందిన తరువాతే టవర్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. నిర్మాణాలు ఇప్పటికే పూర్తికావచ్చని కూడా తెలిపారు. వాదనలు విని, ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌తో కూడిన ధర్మాసనం విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## 2047లో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం



ఇబ్బంది పడిన వారికి శాతం శాతం పునరావాసం అందిస్తాం. నారాయణపేట%-%కొడంగల్%-%మక్తల్ ఎత్తిపోతల ప్రాజెక్టు మొదలుపెడుతామని చెప్పగానే గత ప్రభుత్వాలు కేసులు వేసి పనులు నిలిపేశాయి. మరి ఇప్పుడు మంత్రి శ్రీహరి కృషితో 96 శాతం రైతులు అంగీకరించి, చరిత్రలోనే ఎకరాకు అత్యధికంగా రూ.20 లక్షల నష్టపరిహారం ఇచ్చాం. ఈ ప్రాజెక్టును రెండేళ్లలో ఎలాంటి పరిస్థితుల్లో అయినా పూర్తి చేయాలి. ఆలస్యం చేస్తే కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకోండి. ఈ ప్రాంతాన్ని పంటలతో పూచే బాధ్యత నాదే' అని సీఎం అన్నారు.

**"ఊరి కోసం పనిచేసేవారినే సర్పంచ్‌గా ఎన్నుకోండి"**

'మీ ఒక్కో ఓటు ఎన్నో మార్పులు తీసుకొచ్చింది. 2023లో ఊరు గెలుచుకున్నాం, ఇప్పుడు రచ్చలో కూడా విజయం సాధించాలి. పదేళ్లు సమయం ఇస్తే గ్రామాలను పూర్తిగా మార్చేయగలం. ప్రభుత్వానికి అడ్డు పడేవారిని సర్పంచ్‌లుగా చేస్తే గ్రామం నష్టపోతుంది. మీ సమస్యల్ని తెలుసుకుని పరిష్కరించే వారినే ఎన్నుకోండి. ప్రభుత్వాతో కలిసి పనిచేసే నాయకులను సర్పంచ్‌లుగా గెలిపించండి' అని సీఎం పిలుపునిచ్చారు. సభకు ముందు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి ఆత్మకూర్, మక్తల్ మున్సిపాలిటీల పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. నారాయణపేట%-%కొడంగల్%-%మక్తల్ ఎత్తిపోతలకు పునాది వేశారు.

**మంత్రి వాకిటి శ్రీహరి భావోద్వేగం**

ముఖ్యమంత్రి సభలో మంత్రి వాకిటి శ్రీహరి భావోద్వేగానికి గురయ్యారు. 'ఎన్నికల్లో తక్కువ మెజార్టీ వచ్చినా బాధపడలేదు. నన్ను వ్యక్తిగతంగా విమర్శించినా లెక్కచేయలేదు. కానీ రూ.1,000 కోట్ల అభివృద్ధి నిధులు ఇచ్చిన సీఎంను స్వాగతించడంలో మీ స్పందన మనసును బాధించింది. గతంలో ఎప్పుడైనా రెండు ఏళ్లలో ఇన్ని నిధులు వచ్చాయా? ఇకపై ఈ తప్పు చేయకండి' అని కోరారు.

## భూములపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీ.. గవర్నర్‌కు బీజేపీ ఫిర్యాదు

వేల కోట్ల రూపాయల భూకుంభకోణం జరుగుతోందని ఆరోపించింది. ఈ మేరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం గవర్నర్‌ను కలిసింది. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని భూములను బహుళ వినియోగ జోన్లుగా మార్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం హిల్ట్ పాలసీని అమలులోకి తెచ్చింది. హిల్ట్ పాలసీ పేరుతో భూఅక్రమాలకు పాల్పడే ప్రయత్నం చేస్తున్నారని, దీనిని అడ్డుకోవాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. గవర్నర్‌ను కలిసిన వారిలో రామచందర్ రావుతో పాటు బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి తదితరులు ఉన్నారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, హిల్ట్ పాలసీ ద్వారా అక్రమాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరలేపుతోందని ఆరోపించారు. 9 వేల ఎకరాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. భూముల ధరలు ఎంత ఉన్నాయి, ఇప్పుడు ఎంత పలుకుతున్నాయి, గతంలో ఎంత ఉన్నాయో పరిశీలిస్తే అక్రమాలు చేస్తున్నట్లు అర్థమవుతోందని అన్నారు. ఇప్పటికే కోకాపేటలో భూములు ఎన్ని కోట్లు పలికాయో చూశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈ నెల 7న ఇందిరాపార్కు వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల విలీనం ద్వారా జీహెచ్‌ఎంసీని విస్తరించాలనుకుంటోందని, ఇందులోనూ ఎన్నో కుట్రలు దాగి ఉన్నాయని బీజేపీ నేతలు ఆరోపించారు.

## రైతుబంధు, రుణమాఫీపై కుట్ర

మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తెలంగాణ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతు భరోసా, రుణమాఫీ, పంటల కొనుగోలు వంటి అన్ని అంశాల్లోనూ రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమైందని, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు మూడు పంటలకు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు దానిని ఒకే పంటకు కుదించేందుకు కుట్ర చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. సుమారు 70 లక్షల ఎకరాల్లోని దీర్ఘకాలిక పంటలకు నగదు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. సోయా, మక్క పంటలను కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు వేస్తామని చెప్పి, 48 రోజులు గడిచినా రైతుల ఖాతాల్లో జమ చేయలేదని విమర్శించారు. గత యాసంగికి సంబంధించిన రూ.1,150 కోట్ల సన్న వడ్ల బోనస్‌ను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లాపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను ఈ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టుల పనులు వెంటనే ప్రారంభించకపోతే, త్వరలోనే తాను పాదయాత్ర చేపడతానని హెచ్చరించారు. నారాయణఖేడ్‌లో 8 కొత్త చెరువులకు భూసేకరణ పూర్తయినా పనులు మొదలుపెట్టలేదని, దీనిపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానం చెప్పాలని కోరారు.




### జీహెచ్‌ఎంసీలోకి 27 శివారు పట్టణాల
## విలీనానికి గవర్నర్ గ్రీన్ సిగ్నల్

మార్గం సుగమమైంది. సోమవారం గెజిట్ విడుదల కావాల్సి ఉన్నప్పటికీ, గవర్నర్ కొన్ని సాంకేతిక అంశాలను లేవనెత్తడంతో ప్రక్రియలో స్వల్ప ఆలస్యం జరిగినట్లు తెలుస్తోంది. అయితే గతంలోఅంటే 10 నెలల క్రితం పాలక మండళ్లు చేసిన విలీన తీర్మానాలను పరిగణనలోకి తీసుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగింది. నవంబర్ 25న జరిగిన మంత్రివర్గ సమావేశంలో జీహెచ్‌ఎంసీ విస్తరణకు అధికారికంగా ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. విలీన ప్రక్రియలో భాగంగా జీహెచ్‌ఎంసీ చట్టం మరియు పురపాలక చట్టంలో అవసరమైన సవరణలకు సంబంధించి రెండు ఆర్డినెన్స్‌లు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో 20 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్లను గ్రేటర్‌లో కలిపేందుకు జీహెచ్‌ఎంసీ పాలకమండలి ఇప్పటికే ఆమోదం తెలపడం ప్రస్తావనీయము. పదవీకాలం ముగిసిన పాలక మండళ్లు గతంలో తీసుకున్న తీర్మానాలు చెల్లుబాటు కావన్న సందేహాన్ని గవర్నర్ వ్యక్తం చేసినట్లు సమాచారం. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పష్టతనిచ్చిన తర్వాత గవర్నర్ ఆర్డినెన్స్‌పై సంతకం చేశారు. దీనిని ఆధారంగా చేసుకుని ప్రభుత్వం త్వరలోనే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనుంది.

## హైదరాబాద్‌లో అజయ్‌దేవ్‌గణ్ ఫిల్మ్‌సిటీ

భారీ పెట్టుబడులకు ముందుకు వస్తోంది. 'వంతారా ప్రాజెక్టు' కింద జంతు రక్షణ, పునరావాస కేంద్రం, వైల్డ్‌లైఫ్ కన్జర్వేటరీ, నైట్ సఫారీ ఏర్పాటుకు రిలయన్స్ ఆసక్తి చూపుతోంది. ఈ భారీ ప్రాజెక్టు రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త రూపురేఖలు ఇస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ సదస్సులోనే 'ఫుడ్‌లింక్ ఎఫ్ అండ్ బీ హోల్డింగ్స్'సంస్థ రూ.3 వేల కోట్ల పెట్టుబడితో భారత్ ఫ్యూచర్ సిటీలో మూడు అత్యాధునిక హోటళ్ల నిర్మాణానికి సంబంధించిన ఒప్పందం కుదు ర్చుకోనుంది. ఈ మూడు కీలక ఒప్పందాలపై గ్లోబల్ సమ్మిట్‌లోనే అధికారికంగా సంతకాలు చేయనున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ పెట్టుబడులతో తెలంగాణ వినోదం, పర్యాటక రంగాల్లో అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు ఏర్పడతాయంటున్నారు.

## ఎస్ఐఆర్ చర్చపై విపక్షాల పట్టుబాటు

సెస్ విధించేందుకు సంబంధించిన బిల్లులు, సెంట్రల్ ఎక్సైజ్ సవరణ బిల్లు%-%2025, హెల్త్ సెక్యూరిటీ, నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లులు, మణిపూర్ జీఎస్టీ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. విపక్ష ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ లోక్‌సభ ఈ బిల్లులకు ఆమోదం తెలిపింది. అనంతరం సభను మంగళవారానికి వాయిదా వేశారు. రాజ్యసభలోనూ దాదాపు ఇదే పరిస్థితి కనిపించింది. ఎస్ఐఆర్‌పై వెంటనే చర్చ నిర్వహించాలని విపక్షాలు డిమాండ్ చేయగా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ, "చర్చకు తగ్గ అభ్యంతరం లేదు, కానీ తక్షణమే నిర్వహించలేంబీ మరికొంత సమయం అవసరం" అని తెలిపారు. దీనిపై అసంతృప్తి చెంది విపక్షాలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి. ఇదిలా ఉండగా, ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేసిన తర్వాత రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా సీపీ రాధాకృష్ణన్ మొదటిసారి కార్యనిర్వహణ చేపట్టడం విశేషం. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఆయనను అభినందిస్తూ, "సాధారణ కుటుంబం నుంచి ఉపరాష్ట్రపతి స్థాయికి చేరడం ప్రజాస్వామ్య బలం" అని పేర్కొన్నారు. అనంతరం ఖర్గే మాట్లాడుతూ అధికార%-%విపక్షాల మధ్య సమతూకం పాటించి విపక్షాలకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరారు.

## హిల్ట్ పాలసీ సొంత భూములున్న పరిశ్రమలకు మాత్రమే



ఉదాహరణగా చూపించారు.హిల్ట్ పాలసీ ఉద్దేశ్యం హైదరాబాద్ ఢిల్లీలా కాలుష్య సమస్యలు ఎదుర్కొనకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమని తెలిపారు. నాచారం ఇండస్ట్రియల్ అసోసియేషన్ ఈ పాలసీకి అధికారికంగా మద్దతు తెలిపిందని చెప్పారు. పాలసీకి సంబంధించిన మార్గదర్శకాలు విడుదలైన తర్వాత ఎవరైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. "ఈ పాలసీపై రాహుల్‌కే కాదు, ఎవరికైనా కేటీఆర్ లేఖలు రాసుకోవచ్చు" అని ఆయన వ్యంగ్యంగా అన్నారు. కోడ్ అమలు లేని ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో తప్పేమీ లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

**'కోవాసెంట్'తో 500 మందికి ఉద్యోగావకాశాలు**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీని ప్రపంచంలోని ప్రముఖ విద్యాసంస్థల సహకారంతో మరో రెండు నెలల్లో ప్రారంభించనున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ఇది ఎంతో ఉపయోగపడనుందని చెప్పారు. కోవాసెంట్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ, ప్రస్తుతం 500 ఇంజనీర్లతో మొదలైన ఈ సెంటర్ 2028 నాటికి 3,000 ఉద్యోగాల సృష్టికి దోహదం చేస్తుందని వివరించారు. అతి తక్కువ సిబ్బందితో ప్రారంభమైన సిగ్నిటీ సాఫ్ట్‌వేర్ కోవాసెంట్‌గా ఎదిగి వేల మందికి ఉపాధి కల్పించడం అభినందనీయం అన్నారు. హైదరాబాద్‌ను టెక్నాలజీలో సిలికాన్ వ్యాలీ, తయారీలో షెన్జెన్, క్రమశిక్షణలో సింగపూర్‌ల మిశ్రమంగా అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో కోవాసెంట్ చైర్మన్ సుబ్రమణ్యం, ఐటీ సలహాదారు సాయికృష్ణ, యూకే డిప్యూటీ హైకమిషనర్ గ్యారెత్ వయన్ ఓవెన్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ లో మెస్సితో ఫుట్ బాల్ మ్యాచ్ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధం అవుతున్నారు. దేశంలో ఫుల్ ఫోకస్ కాబోతున్న ఈ మ్యాచ్ ఉప్పల్ యువకులతో.. స్టేడియంలో ప్రాక్టీసు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృశ్యం.

– ఉప్పల్
(వాయిస్ టుడే ప్రతినిధి )

## మౌలిక సదుపాయాల అభివృద్ధి - సంక్షేమం ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం

### శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, డిసెంబర్ 1(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలోన పలు సమస్యలపై సంబంధిత అధికారులు, స్థానికవాసులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చాలా కాలంగా సురభి కాలనీలో ఎదురవుతున్న మురుగునీటి సమస్యను రెండు వారాల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. స్థానికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పారిశుధ్యం పనులలో భాగంగా చెత్త సేకరణపై ఆరా తీశారు. తడి పొడి చెత్త వేరు చేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలని అన్నారు. త్రాగునీటి క్లోరినేషన్, దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండ, విద్యుత్ వైర్లు ఇండ్లపై వేలాడకుండా వైర్లను సక్రమంగా సరైన పద్ధతిలో సమకూర్చాలని ఎలక్ట్రికల్ సిబ్బందికి సూచించారు.

డివిజన్‌లో దశలవారిగా మురుగు నీటి లీకేజీ సమస్యలను పరిష్కరించనున్నట్లు చెప్పారు. అనంతరం స్థానిక ప్రజలను ఆత్మీయంగా కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారు, ఎమ్మెల్యే అరెఖపూడి గాంధీ గారి సూచనలు, సలహాలతో ఈ డివిజన్ ను పూర్తిస్థాయిలో అభివృద్ధిలోకి తీసుకువస్తామని అన్నారు. అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తామన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగం డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, ఏ.ఎమ్.హెచ్.ఓ శ్రీకాంత్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, ఏఎంసీ శ్రీనివాస్, టాక్స్ ఇన్స్పెక్టర్ దీపక్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సురభి కాలనీవాసుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ఆర్ వెంకట్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, సందయ్య నగర్ కాలనీ అధ్యక్షులు బస్వరాజ్, సెక్రటరీ సి.వి భాను, వైస్ ప్రెసిడెంట్ ఎస్ ఏ జయకృష్ణ, జాయింట్ సెక్రెటరీ జితేందర్ రెడ్డి, సలహాదారులు %ం.ఖ% చంద్రశేఖర్, ఆర్ కోదండరావ్, ఆర్ శ్రీనివాస్, యూత్ ప్రెసిడెంట్ పూజిత్ సాయి, వీ.స్వరూప్, ఎలక్ట్రికల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, వాటర్ వర్క్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త కనకదాసు జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్




కూకట్ పల్లి, డిసెంబర్ 1(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మోతి నగర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మోతినగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భక్త కనకదాసు జయంతి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం మేరకు విచ్చేసిన మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో భక్త కనకదాసు మహోన్నత జీవితం, వారి భక్తి విశిష్టత, సమాజానికి అందించిన స్ఫూర్తిదాయక సందేశాలను వివరిస్తూ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ మేరకు మోతి నగర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాలు భక్తి, సాంప్రదాయం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయఏని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు లింగమూర్తి, బీజేపి సీనియర్ నాయకులు ఐలయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి రవి గౌడ్, శ్రీనివాస్ చారి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు సతీష్ చారి, భాస్కర్, ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## శ్రీ మహాశాస్టా అయ్యప్ప స్వామి ఘనంగా 12వ వార్షికోత్సవం

### పాల్గొన్న కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

కూకట్ పల్లి, డిసెంబర్ 1(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజక వర్గం లోని కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఏవీబీ పురంలోని శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక సహిత మల్లిఖార్జున స్వామి వార్ల దేవస్థానం ప్రాంగణంలో కొలువైన శ్రీ మహాశాస్టా అయ్యప్ప స్వామి 12 వ వార్షికోత్సవం సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, గొట్టిముక్కల దేశాల్, మేకల రమేష్, ఫాల్గుణ రావు, ఆర్. వాసు, వినోద్ కుమార్, చందర్ రావు, లక్ష్మి నారాయణ, జైరామ్, పాపారావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## మహా పడిపూజ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్లే నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్, 01 డిసెంబర్ (వాయిస్ టుడే) వెంగల్ రావు నగర్.. 18వ మహా పడిపూజ కార్యక్రమం- విజయ్ మురళీకృష్ణ గురుస్వామి జిటిఎస్ దేవాలయంలో విజయ్ మురళీకృష్ణ గురుస్వామి 18 వ సారి అయ్యప్ప స్వామి మాల ధారణ సంపూర్ణ మహా పడిపూజను నిర్వహించారు. మహా పడిపూజ లో జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ పాల్గొని అయ్యప్ప స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 18వ సారి మాల ధరించిన విజయ్ మురళీకృష్ణ గురుస్వామిని సత్కరించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మనిషికి దైవారాధన ఎంతో ముఖ్యమని, గత 18 సంవత్సరాలుగా మాల ధరిస్తూ అయ్యప్ప భక్త లోకానికి సేవలు అందిస్తున్న విజయ్ మురళీకృష్ణ గురుస్వామికి, ప్రజలందరికీ దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.



## మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీఏసీ ఛైర్మెన్ అరెకపూడి గాంధీ, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్ జెరిపేటి జైపాల్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 1(వాయిస్ టుడే): భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజీ కాలనీలోని లలిత పోచమ్మ దేవాలయంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాడిపూజ మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్ , శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, స్థానిక భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా 18 మెట్ల పడిని వెలిగించే కార్యక్రమాన్ని హరీష్ గౌడ్ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, శ్రీనివాసరాజు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది గోవర్ధన్ గౌడ్, పుట్ట వినయ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పరిసర కాలనీల ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు.



## ఉప్పల్ సర్కిల్ బిఆర్ఎస్వి అధ్యక్షుడిగా వినయ్ కుమార్ యాదవ్

### నియామక పత్రం అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి):- బి ఆర్ ఎస్ వి ఉప్పల్ సర్కిల్ అధ్యక్షుడిగా వినయ్ ని ప్రకటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.. చంద్రధర్ ఉపాధ్యక్షుడిగా, మోహన్ కాప్రా ఉపాధ్యక్షుడిగా, వరుణ్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మీరు అందరూ విద్యార్థుల హక్కుల కోసం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేయాలని ఆశిస్తున్నాను అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేసిన సిబ్బంది




సికింద్రాబాద్, డిసెంబర్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): బన్సీలాల్ పేట్ డివిజన్ పరిధిలోని న్యూ బోయగూడా ఐడిహెచ్ కాలనీలో నల్ల పోచమ్మ దేవాలయం పక్కన ఉన్న ప్రభుత్వ స్థలం సుమారు 300 గజాల పైగా ఉన్న స్థలంలో సికింద్రాబాద్ మండల రెవెన్యూ సిబ్బంది జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు థిస్ ల్యాండ్ బిలాంగ్స్ టు గవర్నమెంట్ అనే బోర్డును కబ్జాకు గురవుతున్న స్థలంలో ఏర్పాటు చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఐత చిరంజీవి పోరాటంతో ప్రభుత్వ స్థలంలో రెవెన్యూ సిబ్బంది బోర్డును ఏర్పాటు చేశారు. నిరుపయోగంగా పడి ఉన్న ఖాళీ స్థలంలో కొంతమంది కబ్జాకు పాల్పడుతున్నారని జిల్లా కలెక్టర్ తో పాటు హైడ్రా దృష్టికి తీసుకువెళ్లారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ స్థలమని నిర్ధారించిన రెవెన్యూ సిబ్బంది ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చిరంజీవి డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడిన కృషిచేసిన జిల్లా కలెక్టర్ హైడ్రాకి సికింద్రాబాద్ మండల రెవెన్యూ సిబ్బందికి ఐత చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు. రెవెన్యూ సిబ్బంది ఆదిల్ తదితరులు ఉన్నారు.

# భారీగా నిధుల ప్రవాహం.. ఇక పనుల జాతరే

### ఉప్పల్ డివిజన్‌కు రూ.3.11 కోట్ల నిధుల మంజూరు

### ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి

### సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. డివిజన్‌లోని పలు కాలనీలలో వివిధ రకాల అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులు వచ్చేశాయి. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా రూ.3.11 కోట్ల నిధులు ఒక ప్రవాహం వలె వచ్చాయి. ఇక డివిజన్‌లో అభివృద్ధి పనుల జాతరే జరుగనుంది. డివిజన్‌కు భారీగా నిధులు మంజూరు కావడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్‌రెడ్డి అని చెప్పవచ్చును . ఉప్పల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, ఈ నిధుల మంజూరుకు కావాల్సిన సహకారం అందించారు. కాలనీలలో సమస్యల పరిష్కారానికి కావాల్సిన నిధులను రాబట్టడంలో ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రయత్నం చాలా గొప్పది. వీరందరి కృషి ఫలితంగానే ఉప్పల్ డివిజన్‌లోని అన్ని కాలనీలలో కావాల్సిన అభివృద్ధి పనులకు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి.



**అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు:**

రజితాపరమేశ్వర్‌రెడ్డిలిఉప్పల్ డివిజన్‌లోని అన్ని కాలనీలలో అభివృద్ధి పనులను చేపడుతూ సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వివిధ కాలనీలలో అభివృద్ధి పనుల నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను రజితాపరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ పరమేశ్వర్‌రెడ్డితో కలిసి కాలనీవాసులకు అందచేశారు. కావేరీనగర్ కాలనీలో రూ.39.70 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం.

సాయిబాబాకాలనీలో రూ.22.37 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం. శేషసాయినగర్‌లో రూ.63.80 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం. భరత్‌నగర్‌లోని శ్రీ రామాకాలనీలో రూ.32.10 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం. శాంతినగర్-సత్యనగర్‌లలో రూ.38.10 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం. విజయపురికాలనీలో రూ.3.77 లక్షలతో డ్రైనేజీ పైపుల మరామ్మతులు. లక్ష్మీనారాయణకాలనీ-దేవేందర్‌కాలనీలలో రూ.3.50 లక్షలతో సీవరేజ్‌నిర్మాణం. లక్ష్మీనారాయణకాలనీలో రూ.41 లక్షలతో డ్రైనేజీ పైపులైను నిర్మాణ పనులు చేరునట్లు ఆమె పేర్కొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 2 డిసెంబరు 2025



## జర్నలిస్టుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

**అడ్వర్టయిజ్మెంట్ల బకాయిలను చెల్లించాలి**

**జాప్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన**

**టీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్ మామిడి సోమయ్య**

**సమాచార భవన్ ఎదుట జర్నలిస్టుల భారీ ధర్నా**

హైదరాబాద్ ( వాయిస్ టుడే ప్రతినిధి):- జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనరేట్ (సమాచారభవన్) ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెంది అనేక మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని జర్నలిస్టులు ముక్తకంఠంతో నిరసించారు.సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య ధర్నానుద్దేశించి మాట్లాడుతూ,



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా... జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల ఊసే లేదని, కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. ఆరోగ్య భీమా పథకాన్ని అటకెక్కించారని, చిన్న మధ్య తరహా పత్రికలను సంక్షోభంలో పడేసారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందంటే...అంతకంటే ఎక్కువగా ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని, చివరికి జర్నలిస్టుల ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ ఛైర్మన్ కూడా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేశారని విమర్శించారు. సుప్రీకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని, ఇది చాలా అన్యాయమని, ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో ఉచిత విధ్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికలను ఎంపానెల్ లో చేర్చాలని, అడ్వర్టయిజ్మెంట్ పెంటింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మామిడి సోమయ్య కోరారు. ఈ ధర్నాలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, ఆర్.వెంకటేశ్వర్లు, కుడుతాడి బాపురావు, ఎం.యాదగిరి, కె.పాండురంగారావు, వివిధ జిల్లాల నాయకులు కంతేటి రమాదేవి, పద్మనాభరావు, ఉదయ్ భాస్కర్ రెడ్డి, గిరిబాబు, అక్బర్ పాషా, పంతాటి రవీందర్, పి.గోపాల్, ఎం.గోపాల్, జక్కుల విజయకుమార్, స్వామిదాస్, మిట్టపల్లి మధు, సత్యగౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు, నీల నరేష్ , మల్లేష్, అశోక్,శంకర్, దప్పు రామస్వామి, శాంతి, సౌభాగ్యవతి, సుష్మ, మంజులారెడ్డి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ డీ ఎస్ జగన్ కు అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు.



## శ్రీశైల క్షేత్రానికి తరలిన శివ స్వాములు

**శివ నామస్మరణతో మార్మోగిన దేవాలయ పరిసరాలు**

**శివ తత్వాన్ని విశ్వవ్యాప్తం చేస్తాం: ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్**

ఎల్బీనగర్, (వాయిస్ టుడే): శివమాల ధారణ చేసిన స్వాములు మండల కాలం పాటు దీక్షలు పూర్తి చేసుకుని సోమవారం ఉదయం ఇరుముడులు కట్టుకొని ఆ శివయ్య దర్శనార్థం శ్రీశైలం పుణ్యక్షేత్రానికి తరలివెళ్లారు. శ్రీ మల్లికార్జున భక్త సమాజం రాష్ట్ర అధ్యక్షులు, సాహెబ్ నగర్ శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి దేవాలయ ఛైర్మన్ ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో అక్టోబర్ 22వ తేదీన వందలాదిమంది శివ స్వాములకు మాలధారణ చేయించారు. మండల కాలం పాటు దీక్షలు చేసిన స్వాములకు సోమవారం వనస్థలిపురం సాహెబ్ నగర్ లోని శ్రీ ఉమా రామలింగేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు ఇరుముడులు కట్టుకొని ఆర్టీసీ ప్రత్యేక బస్సులో ఆ శివయ్య దర్శనార్థం శ్రీశైల క్షేత్రానికి తరలివెళ్లారు ఈ సందర్భంగా దేవాలయ పరిసరాలు ఓం నమ: శివాయ నామస్మరణతో మార్మోగాయి. ఈ సందర్భంగా ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ గురుస్వామి మాట్లాడుతూ శివ మాలధారణ చేసే స్వాములకు నూతన వస్త్రాల పంపిణీ, మాలాధారణ కిట్టు అందజేయడం జరిగిందని తెలిపారు. మండల కాలం పాటు శివ స్వాములు, అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు, భవాని స్వాములు, వందలాది మందికి నిత్యాన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. మండల కాలం పాటు దీక్షలు పూర్తి చేసుకున్న స్వాములకు ఇరుముడులు కట్టించి ఆర్టీసీ ప్రత్యేక బస్సులో స్వాములను శ్రీశైల క్షేత్రానికి తీసుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. శివ నామాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఎనలేని కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రతియేడు శివ మాలధారణ చేసే స్వాములకు ఉచితంగా నూతన వస్త్రాలు, మాలలు అందజేసి నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శ్రీశైల క్షేత్రానికి తరలివెళ్ళిన వారిలో శివస్వాములు, దేవాలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

# 1 కోటి 29 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి & కార్పొరేటర్ బన్నాల

**ఒక యజ్ఞం లాగా చేపడుతున్న చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి : కార్పొరేటర్ బన్నాల**

**అభివృద్ధిలో నంబర్ 1 చిల్కానగర్ డివిజన్ : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- చిల్కానగర్ డివిజన్ లో 1 కోటి 29 లక్షల రూపాయల వ్యయంతో పలు కాలనీలో బస్తీల్లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బాలాజీ ఎంక్లేవ్ మరియు నార్త్ కళ్యాణపురిలో నీ ఉద్యానవనాలలో వాకింగ్ ట్రాక్, వాచ్మెన్ రూమ్, చైన్ లింక్ ఫెన్సింగ్ , సీసీ కెమెరాలు, గజబు, బెంచీలు, గ్రీనరీ తో కూడిన చెట్ల మొక్కలు గార్డెనింగ్ మొదలగు వాటికి శంకుస్థాపన. బీరప్ప గడ్డ ప్రాంతంలో పలు వీధుల్లో లైబ్రరీ ఎదురుగా గల్లీలో, తులసి డాక్టర్ గల్లీలు సిసి రోడ్ల కు శంకుస్థాపన. బీరప్ప గడ్డ బస్తీ దావఖాన గల్లీలో మరియు బుచ్చిరెడ్డి ఇంటి ఎదురుగా గల్లి లో నూతన డ్రైనేజీ పైప్లైన్ ఏర్పాటు కు శంకుస్థాపన. సాయిరాం నగర్ కాలనీలో బాక్స్ డ్రీమ్ మరమ్మతుకు శంకుస్థాపన. చిల్కానగర్ బొడ్రాయి వెనకాల గల్లీలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఎమ్మెల్యే ఎలక్షన్ లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని కొనియాడారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో అభివృద్ధి పనులు ఒక యజ్ఞం లాగా చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, చిల్కానగర్ డివిజన్ కి అత్యధికంగా అభివృద్ధి పనులకు నిధులు సేకరించామని ఇప్పటికీ 105 కోట్ల రూపాయలు దాటాయని చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని పెద్ద ఎత్తున నిధులు సేకరించే విషయంలో సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీఇ వెన్నెల గౌడ్ ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు మహిళా నాయకురాలు, బస్తీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## భరత్ నగర్ కాలనీ సమస్యలపై సర్కిల్ అధికారుల వివక్ష

**భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి**

కూకట్ పల్లి, డిసెంబర్ 1(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసా పేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, మరియు కార్యవర్గ సభ్యులు, బాబు రాజు, అప్నా బజార్ నరేష్, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్, మధుసూదన్ రావు, జగదీష్ తదితరులు మూసాపేట జీహెచ్ఎంసీ కార్యాలయంలో అధికారులను కలిసి భరత్ నగర్ కాలనీ సమస్యల పట్ల వినతి పత్రం అందించారు. గత రెండు నెలలుగా ఎన్నోదపాలుగా వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోలేదని, ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహిస్తున్నారని నాగిరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో కాలనీలో నెలకొన్న సమస్యను పరిష్కరిస్తారనే నమ్మకంతో ఈసారి కూడా వినతిపత్రం ఆందజేస్తున్నామని, ఈ సమస్యల పట్ల చర్యలు తీసుకోకపోతే కాలనీవాసులమైన మేము సంబంధిత శాఖ మంత్రిని కలిసి కాలనీలో నెలకొన్న పరిస్థితిపై నిరసన తెలియ జేస్తామని స్పష్టం చేశారు. అందుకు స్పందించిన మున్సిపల్ అధికారులు ఉద్యోగుల కొరత ఉన్నందువల్లే సమస్యల పరిష్కారం ఆలస్యం అవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో గత కొద్దిరోజులుగా సమస్యపై వినతి పత్రాలు అందజేస్తున్న స్పందించడం లేదని, సర్కిల్ పరిలో సిబ్బంది కొరత ఉంటే కాలనీ వాసులం మేమే స్వయంగా శ్రమదానం చేస్తామని, కాలనీలో ప్రజల సమస్యలు తీరుస్తామని, నమ్మకంతో భరత్ నగర్ ప్రజలు ఓటు వేసి మా సంక్షేమ సంఘాన్ని ఎన్నుకున్నారని, వారి సమస్యల పరిష్కారం కోసం మేము నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రభుత్వ జీతాలు తీసుకునే ఉద్యోగులు ఇలా నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోమని నాగిరెడ్డి హెచ్చరించారు.

## ABVP జాతీయ నాయకుడిగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నేత జీవన్



సికింద్రాబాద్ (వాయిస్ టుడే):ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు జీవన్ ABVP జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఉత్తరాఖండ్ రాజధాని డేహ్రాడూన్ నగరంలోని పరేడ్ గ్రౌండ్లో జరుగుతున్న ABVP తెలంగాణ 71వ జాతీయ మహాసభల సందర్భంగా ABVP జాతీయ అధ్యక్షులు ప్రకటించిన జాతీయ కార్యవర్గంలో జీవన్ ప్రాధాన్య స్థానం సంపాదించారు. ఈ నియామకంతో ఆయన జాతీయ స్థాయిలో నాయకత్వ బాధ్యతలు చేపట్టనున్నారు. నిజాం కాలేజీలో డిగ్రీ చదువుతున్న రోజుల్లోనే %ూదీవూ%లో చురుకైన పాత్రతో విద్యార్థి సమస్యలపై పోరాటాలు ప్రారంభించిన జీవన్, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించి విద్యార్థులను సమీకరించి ఉద్యమాన్ని ముందుకు నడిపే క్రమంలో అనేకసార్లు జైలు పాలయ్యారు. అనంతరం ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల సంస్కృత విభాగం నుండి ఉన్నత విద్య పూర్తి చేసి, మన సంస్కృతి%-%సాంప్రదాయాలపై ఉన్న మక్కువతో సంస్కృత విభాగంలో పరిశోధనలు కొనసాగిస్తున్నారు. సంస్థలో గతంలో నిజాం కాలేజీ సెక్రెటరీ, అధ్యక్షుడు, ఉస్మానియా యూనివర్సిటీ సెక్రెటరీ, నారాయణగూడ జోనల్ ఇంఛార్జ్, సిటీ జాయింట్ సెక్రెటరీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సికింద్రాబాద్ విభాగ్ కన్వీనర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యుడు మరియు స్టేట్ యూనివర్సిటీస్ కన్వీనర్గా ఎంతో సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించారు. జాతీయ కార్యవర్గ బాధ్యతలు అప్పగించినందుకు జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ బాధ్యతతో తనపై మరింత కర్తవ్యబాధ్యత పెరిగిందని, విద్యార్థులు మరియు నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి వారి పక్షాన పోరాడుతూనే యూనివర్సిటీ ప్రాంగణాల్లో పెట్రేగుతున్న అర్బన్ నక్సలిజం వంటి సమస్యలపై సంపూర్ణ స్థాయిలో పోరాటం కొనసాగిస్తానని జీవన్ స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 3న మహా ధర్నా

**చేవెళ్ల నియోజకవర్గం షాబాద్‌లో ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించిన టీయూడబ్ల్యూజే నాయకులు**



శేరిలింగంపల్లి, డిసెంబర్ 1(వాయిస్ టుడే): జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నదని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా అన్నారు.సోమవారం నాడు చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని షాబాద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిసెంబర్ 3 న జరిగే మహా ధర్నా పోస్టర్ ను శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సలీమ్ పాషా మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత అనేక సంవత్సరాలుగా అత్యంత నిరాదరణకు గురైన వర్గం జర్నలిస్టులేననడంలో ఎంత మాత్రం సందేహం లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టుల జీవితాలు గత పుష్కర కాలంలో ఏ మాత్రం మెరుగు పడలేదని, ఉమ్మడి రాష్ట్రంలో పొందిన ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు సైతం అందకుండా పోయాయన్నారు. నాడు పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక వృత్తి సౌకర్యాలు సైతం మాయమైపోయాయన్నారు.. ఉద్యమ కాలంలోనూ, ఆ తర్వాత పదేళ్ల పాలనలోనూ బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమైపోయాయని,ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో పయనిస్తున్నది ఆవేదన వ్యక్తం చేశారు.నూతన పాలసీని రూపొందించి అక్రెడిటేషన్ల జారీ చేయడం, ఆరోగ్య భద్రత కల్పించడం, ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం, అనేక వృత్తి కమిటీలను పునరుద్ధరించడం వంటి కనీస సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం తీవ్రమైన అలక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని మండిపడ్డారు.మీడియా విషయాలను పట్టించుకోవాల్సిన సమాచార శాఖ కమిషనర్లను తరచూ మార్చడం, ఆ శాఖను నిర్వహిస్తున్న మంత్రి దాని మీద దృష్టి సారించకపోవడం జర్నలిస్టులలో ఆందోళన కలిగిస్తుందన్నారు.. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో సమాచార శాఖ పూర్తిగా విఫలమైందని,తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందాలు గత రెండేళ్ల కాలంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనేక దఫాలు కలిసి జర్నలిస్టుల సమస్యలపైన, సంక్షేమంపైన విజ్ఞాపన పత్రాలు సమర్పించాయని గుర్తు చేశారు.కలిసిన ప్రతిసారీ మంత్రి స్పష్టమైన హామీలు ఇచ్చినప్పటికీ అవి కార్యరూపం దాల్చకపోవడం విచారకరం అన్నారు. అంతేకాకుండా గడిచిన రెండేళ్ల కాలంలో సమాచార శాఖ కమిషనర్లకు పలుమార్లు వినతి పత్రాలు అందించినా ఎలాంటి స్పందన లేదన్నారు. ప్రభుత్వ వైఖరి పట్ల రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో సహా 33 జిల్లాల్లో జర్నలిస్టుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని,దీనితో ప్రత్యక్ష కార్యాచరణకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడిందని.మన న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి పోరుబాట పట్టాలని నవంబర్ 6, 2025న రంగారెడ్డి జిల్లా ప్రగతి రిసార్ట్స్ లో జరిగిన యూనియన్ రాష్ట్ర కార్యవర్ష సమావేశం నిర్ణయం తీసుకుందని,అందులో భాగంగా హైదరాబాద్ %శ్రీశీఅఙజ% మాసాబ్ ట్యాంక్ లో గల రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద డిసెంబర్ 3వ తేదీ, ఉదయం 10 గంటలకు మహా ధర్నా నిర్వహించాలని టియుడబ్ల్యూజే నిర్ణయించిందన్నారు..శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం కదా అని ఇన్నాళ్లు ఓపిక పట్టామని,ప్రభుత్వం పాతది అయిపోయిన కనీసం కొత్త అక్రీడేషన్ లు కూడా పొందలేక పోయాం అని ఆవేదన వ్యక్తం చేశారు.మన జిల్లాలోనే కాకా రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన పని వత్తిడి కారణంగా మన జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు పిట్టల్ల రాలుతున్నారని,హెల్త్ కార్డులు రాక ఖరీదైనా వైద్యం చేయించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 3 న జరిగే ధర్నా కు శేరిలింగంపల్లి నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలి రావాలని పిలుపునిచ్చారు.అక్రెడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలని,ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని,అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని,వృత్తి కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలని,సంక్షోభంలో ఉన్న చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలనే 5 ప్రధాన డిమాండ్లతో ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు,రాంచంద్రయ్య, గోపాల్, రవీందర్ గౌడ్, రమేష్ యాదవ్, మల్లికార్జున్,శ్రీనివాస్, వెంకటేష్, కరుణాకర్ చారి , లక్ష్మణ్, శ్రవణ్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసిబి అధికారి ముసుగులో వసూళ్ళకు పాల్పడుతున్న ముఠా

## ఐదుగురి సభ్యుల అరెస్టు

## మోటార్ వెహికల్‌ను మోసం చేసిన కేసులో నిందుతులు




వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 01 : ఏసిబి డీఎస్పీ అధికారి ముసుగులో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ బలవంతపు వసూళ్ళకు పాల్పడుతున్న ఘరానా నిందితుడితో పాటు అతనికి సహకరించిన మరో నలుగురిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేయగా, మరో ముగ్గురు నిందితులు పరారీలో వున్నారు. ఈ ముఠా సభ్యుల నుండి పోలీసులు ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ అలియాస్ మంగళ శ్రీను అలియాస్ వాసు, నవీన్, మంగళ రవీందర్, మురళి, యన్ ప్రసన్న, ప్రధాన నిందుతుడు ది ఆంధ్ర ప్రదేశ్ కాగా మిగిలిన నిందుతులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించగా, మిగతా నిందుతులు సూర్యప్రకాశ్, తాటిమఠ్రి వేణు, కొత్తకోట రమణ పరారీలో వున్నారు.

ఈ అరెస్టుకు సంబందించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ శాఖలలో ఉన్నత పదవులో పనిచేస్తున్నప్రభుత్వ అధికారులతో పాటు పదవీవిరమణకి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకోని వారికి ఏసిబి డిఎస్పీ నంటూ ఫోన్ చేసి మీ మీద అవినీతి ఆరోపణలు వచ్చాయి, కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు నుండి బయటపడాలంటే డబ్బులు ఇవాల్సి వుంటుంది" అని బెదింపులకు పాల్పడి సులభంగా డబ్బు సంపాదించాలకున్నాడు. ఇందులో భాగంగా నిందితుడు వరంగల్ జిల్లా రోడ్డు రవాణా శాఖలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల జైపాల్ రెడ్డికి ఫోన్ చేసి ఎసిబి డీ. ఎస్పీ నంటూ బెదిరించి సుమారు 9 లక్షల 96 వేల రూపాయలను వివిధ మార్గాల్లో దోచేయడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ ను మరియు అతనికి సహకరించిన మరో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టారు.

ప్రధాన నిందితుడున శ్రీనివాసులును పోలీసులు విచారించగా, నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో 2002 సంవత్సరంలో మొదట ద్విచక్ర వాహనం చోరీతో దొంగతనాలకు శ్రీకారం చూట్టాడు. మరో కొద్ది రోజులు నిందితుడు నకిలీ పోలీస్ అధికారిగా అవతారమెత్తి రాయలసీమ ప్రాంతములో జరిగిన పలు దొంగతనాల్లో అరెస్టు అయిన నిందితుల కుటుంబ సభ్యులను టార్గెట్ గా చేసుకొని వారి వద్ద దొంగ సొత్తు దాచి ఉంచారని బెదిరించి వారి నుండి బంగారం, డబ్బు దోపిడికి పాల్పడటంతో సుమారు 50 కేసుల్లో నిందితుడుని పోలీసులు అరెస్టు చేసి జైలు తరలించారు. జైలులో నిందితుడు తన వ్యవహార శైలిని మార్చుకోకుండ జైలు నుండి విడుదలైన అనంతరం కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు మరియు రాయలసీమ ప్రాంతాల్లో 41కి పైగా చైన్ స్నాచింగ్ లకు పాల్పడటం తో పోలీసులు మరోమారు నిందితుడి అరెస్టు చేసి జైలుకు తరలించారు .

నిందితుడు జైలు నుండి విడుదలైన అనంతరం మళ్ళీ సులభంగా డబ్బును సంపాదించాలనే లక్ష్యంగా నకిలీ ఎసిబి డీ.ఎస్పీగా అవతారం ఎత్తి ప్రభుత్వ ఉద్యోగులను ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడుతూ ఇప్పటివరకు ఇతనిపై మొత్తం 19 కేసులు నమోదు అయి సుమారు రూ 50 లక్షలు పైగా దోపిడీకి పాల్పడగా , ఇందులో తెలంగాణ రాష్ట్రంలో 09 నేరాలు, ఆంధ్ర రాష్ట్రంలో 10 నేరాలకు పాల్పడ్డాడు. ఇందులో 8 కేసుల్లో అరెస్ట్ కాగా, మిగిలిన 11 కేసుల్లో వరంగల్ కమిషనరేట్ పరిధిలో మిల్స్ కాలనీతో పాటు 2021 సంవత్సరంలో స్టేషన్ ఘన్పూర్ అలాగే కరీంనగర్, హైదరాబాద్, రాచకొండ, రామగుండం, వికారాబాద్, జగిత్యాల, వనపర్తి లతో పాటు ఆంధ్రలోని కర్నూల్ జిల్లాలో జరిగిన 02 నేరాలలో అరెస్ట్ కాకుండా తప్పించుకు తిరుగుతున్నాడు .

ఈ విధంగా బెదిరింపులకు పాల్పడుతూ దోచేసిన డబ్బును నిందితుడు ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసి విచారణలో వున్న మిగితా నిందితులతో పాటు, ప్రస్తుతం పరారీలో వున్న నిందితులతో కలసి ఆన్లైన్ బెట్టింగ్ మరియు గోవాలో కాసినో లలో జూదం ఆడటంతో పాటు గోవా, బెంగుళూరు ప్రాంతాల్లో వ్యభిచార గృహాల్లో ఖర్చు చేసేవాడని పోలీసుల విచారణలో నిందితుడు అంగీకరించాడు.

ఘరానా మోసగాడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి డి.కవిత ను, వరంగల్ ఎసిపి ఎన్. శుబం ప్రకాష్ ఐపిఎస్, టాస్కోర్స్ ఎసిపి ఏ. మధుసూదన్ అలాగే టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు ఎల్. పవన్ కుమార్, కె. శ్రీధర్, ఎల్. మంగిలాల్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ బి. రమేష్ అలాగే ఎస్.ఐ లు ఎస్. మహేష్, ఎం. సురేష్ లను మరియు టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పి.ఎస్. సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేసారు.



## శ్రీ వైష్ణవ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 1 : పీర్జాదిగూడ కార్పొరేషన్ శ్రీ వైష్ణవ సేవా సంఘం నూతన కమిటీని ఆదివారం మేడిపల్లిలోని కార్యాలయంలో ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా పనిహారం శ్రీకాంత్ ఆచార్య, ఉపాధ్యక్షులుగా మరింగంటి అరుణ్ ఆచార్య, ప్రధాన కార్యదర్శిగా ఆరుట్ల గోపి, సహాయ కార్యదర్శిగా మాండూరి శ్రీకాంత్ ఆచార్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండపాక రామాచార్య, కోశాధికారిగా జీడికంటి సంతోష్ ఆచార్యలు ఏకగ్రీవంగాఎన్నికయ్యారు.సంఘం సలహాదారులుగా కే.నరసింహచార్య, బి.శేషాచార్య, వేదాంతం అప్పలాచార్య లను ఎన్నుకున్నారు.

### బ్రాహ్మణులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు..

అనంతరం జరిగిన కమిటీ సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ బ్రాహ్మణుల పై కొందరు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీ వైష్ణవ సేవా సంఘం తీవ్రంగా ఖండించారు. పేద శ్రీ వైష్ణవులకు ప్రభుత్వం ఉచిత గృహ సదుపాయము కలిగించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.



## భవననిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు ప్రక్షాళన చేయాలి

తొర్రూరు , డిసెంబర్ 1 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులకు అనుకూలంగా ఉండటానికి సంక్షేమ బోర్డును ప్రక్షాళన చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూరులో పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం టి యు సి ఐ లో చేరిన సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సమావేశానికి యూనియన్ అధ్యక్షుడు బైరు శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రవి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రకరకాల అభివృద్ధి పనుల కోసం జరుగుతున్న నిర్మాణాలలో కొట్లాదిమంది కార్మికుల శ్రమ ఉందని అన్నారు. ఆ కార్మిక వర్గానికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద మరణానికి 25 లక్షలు, సహజ మరణానికి ఐదు లక్షలు, పెళ్లి గిఫ్ట్ లక్ష, డెలివరీ గిఫ్ట్ లక్ష ప్రభుత్వం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.ఆ కార్మిక వర్గానికి శ్రమకు తగ్గ ప్రతిఫలం అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాలను విస్మరిస్తూ నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చిందని ఇది కార్మిక వర్గానికి పెద్ద నష్టం తీస్తుందని అన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యమై సమరశీల పోరాటాలకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ముంజంపల్లి వీరన్నమాట్లాడుతు కార్మిక కర్షర ఐక్యతతో దోపిడిపై పోరాడాలని పిలుపునిచ్చారు. టి యు సి ఐ తోరూర్ ఏరియా అధ్యక్షుడు శ్రీరాం పుల్లయ్య , యూనియన్ గౌర అధ్యక్షులు యడమల పుల్లయ్య, అధ్యక్షుడు వైర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మంగళపల్లి వెంకటకృష్ణ, కోశాధికారి మణికంఠ వెంకన్న, కే వెంకన్న, బి రాము, జి యాకయ్య, ఏరి యాకయ్య , డి రామ్మూర్తి, మల్లేష్, అనిల్, రామకృష్ణ, సుమన్, జగన్ షరీఫ్, మధురాజు , జయరాజు, బ్రిజేష్ తదితరులను జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి సంఘం లోకి సాదరంగా ఆహ్వానించారు.




## ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషిచేయాలి

తొర్రూరు, డిసెంబర్ 1 వాయిస్ టుడే : ఎయిడ్స్ రహిత సమాజం కోసం సమిష్టిగా కృషి చేయాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎయిడ్స్ ను నిర్మూలించాలని ఆరోగ్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. మండల వైద్యాధికారి డాక్టర్ బి నందనాదేవి తో కలిసి డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపరాదని అన్నారు. హెచ్ఐవీకి చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గమని తెలిపారు. ఏ ఆర్ టి మందులు వాడటం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. అవగాహన ఉంటేనే ఎయిడ్స్ నుంచి రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మీరాజ్, డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ శంకర్, డాక్టర్ అనిల్, సిహెచ్ఓ విద్యాసాగర్, డిపిఎమ్ఓ వనాకర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వాహనం తనిఖీ



రాజన్న సిరిసిల్ల జిల్లా, డిసెంబర్ 01: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి చెక్ పోస్ట్ వద్ద వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వాహనాన్ని ఎన్నికల అధికారులు తనిఖీ చేశారు.పంచాయతీ ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వాహనాన్ని అధికారులు ఆపి క్షుణ్ణంగా చెక్ చేశారు.వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూర్తిగా సహకరించారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.




## వరంగల్ ఇస్లామియా ఎడ్యుకేషన్ సొసైటీ ఎన్నికలు విజయవంతం

### నూతన కార్యవర్గం ఎన్నిక

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 01 : వరంగల్ ఇస్లామియా ఎడ్యుకేషన్ సొసైటీ ఎన్నికలు శనివారం ఇస్లామియా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ప్రశాంత వాతావరణం లో శాంతియుతంగా నిర్వహించబడ్డాయి.130 ఏళ్ల చరిత్రగల ఈ సొసైటీకి కొత్త కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా షేక్ బషీర్ అహ్మద్, వైస్ చైర్మన్‌గా ఎమ్.ఏ. బాసిత్ తాహిర్ బాధ్యతలు స్వీకరించారు.గవర్నింగ్ బాడీ సభ్యులుగా ముహమ్మద్ ఫరీదుద్దీన్ షరీఫ్,ముహమ్మద్ అలీదీన్ సంజరీ,ఖవాజా కరీమ్‌దీన్,చంద్,డాక్టర్ మాహ్మూద్ అహ్మద్,ముహమ్మద్ ఇక్బాల్ అలీలు ఎంపికయ్యారు.మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ముహమ్మద్ అంజద్ అలీ,ముహమ్మద్ జహూరు అహ్మద్,సైరాదు మైనుద్దీన్,ముహమ్మద్ ఖలీల్ అలీ, ముహమ్మద్ హుస్సేన్,ముహమ్మద్ మశూఖ్ అలీ,ముహమ్మద్ ముబ్షర్ అహ్మద్,ముహమ్మద్ నజీర్ అహ్మద్, కె.ఎమ్. నజీముద్దీన్,డాక్టర్ అబ్దుల్ ఖలిక్, ఎమ్.ఏ. వహీద్,ఖవాజా అజీముద్దీన్,ముహమ్మద్ దస్తీర్,షేక్ అహ్మద్ మసీయుద్దిన్ తదితరులు ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియను డాక్టర్ మీర్ కోక్బ్ అలీ పర్యవేక్షించారు. సొసైటీ పరిధిలో ఉన్న ఇస్లామియా హై స్కూల్,ఇంటర్,డిగ్రీ,పీజీ కళాశాలలు,హాస్టల్,పబ్లిక్ స్కూల్ తదితర విద్యాసంస్థలు ప్రాంతంలో విశ్వసనీయతను పొందినవిగా సభ్యులు పేర్కొన్నారు.కొత్త కమిటీ విద్యా అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుందనే నమ్మకాన్ని సొసైటీ సభ్యులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సభ్యులు భారీ సంఖ్యలో హాజరై ఎన్నికలకు ప్రత్యేకతను చేకూర్చారు.

## అమర వీరుడు పోలీస్ కిష్టయ్య ఆశయాలు నెరవేరేలా ప్రభుత్వాలు కృషి చేయాలి

### పండుగ నాగరాజు ముదిరాజ్



కరీంనగర్,డిసెంబర్ 01(వాయిస్ టుడే):తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమ తొలి అమరవీరుడు స్వర్గీయ పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ 16వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ,కరీంనగర్ పక్షాన అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పండుగ నాగరాజు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ మలి దశ ఉద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కించక తెలంగాణ కోసం తృణప్రాయంగా ఆత్మాహుతికి పాల్పడిన తొలి అమరవీరుడు పోలీస్ కిష్టయ్య ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో అభివృద్ధి పనులు చేపట్టాలని అప్పుడే పోలీస్ కిష్టయ్య ఆత్మకు నిజమైన నివాళి అని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పండుగ నాగరాజు ముదిరాజ్,తెలంగాణ ముదిరాజ్ మహాసభ గౌరవ అధ్యక్షులు కోలకాని నరసయ్య ముదిరాజ్,ఉపాధ్యక్షులు బండారి నరేందర్ ముదిరాజ్,జెట్టి బాలయ్య ముదిరాజ్,అధ్యయన వేదిక అధ్యక్షులు బండారి భూమేష్ ముదిరాజ్,కోశాధికారి గుంటుక శంకర్ ముదిరాజ్,గరిగే కోటీశ్వర్ ముదిరాజ్ బండారి శ్యామ్ ముదిరాజ్, బండారి పరుశురాం ముదిరాజ్,బుచ్చయ్య ముదిరాజ్,కనకవ్వ ముదిరాజ్, బాలలక్ష్మి ముదిరాజ్,సుధా ముదిరాజ్ పాల్గొన్నారు.





# ఏ వి వి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 01 : ఏ వి వి కళాశాల 1969 - 70 సంవత్సరానికి చెందిన విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనన్ని సోమవారం నగరం లోని సుశీల్ గార్డెన్ లో జరుపుకొన్నారు. కార్యక్రమం లో పూర్వ విద్యార్థి ఆంజనేయులు మాట్లాడుతూ 7 పదుల వయస్సు లో చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం ఒక మధుర స్మృతి అని తెలుపుతూ, ఇలా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది అని తెలియజేశారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడ్డ చిన్ననాటి మిత్రులందరు కూడా గత 7 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఇలా కలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. చిన్ననాటి మిత్రులందరు ఇప్పటి కీ ఒకరి కష్టాల్లో ఒకరు పాలుపంచుకోవడం ఒక అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.సుమారు వందమంది కలుసుకున్న ఈ ఆత్మీయ సమ్మేళనంలో ప్రతి ఒక్కరూ మాట్లాడుతూ తమ చిన్ననాటి జ్ఞాపకాలని తలుచుకుంటూ ఆనందపడ్డారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో పాల్గొని తమ ఆనందన్ని పంచుకొన్న రు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్ననాటి స్నేహితులందరికీ గుర్తుగా పూర్వ విద్యార్థి జైన గోపీనాథ్ బహుమతులు లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ సమ్మేళన కమిటీ సభ్యులు చందా రఘువీర్, గుమ్మడవెల్లి సత్యనారాయణ, నాగ బండి మహాబలేశ్వర్, రేకులపల్లి వెంకన్న, మంద ప్రకాష్, పల్లెర్ల వీరన్న, టి సుబ్రమణ్యం, ఏ వెంకటేశ్వర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎన్నికల భద్రత పటిష్ఠం.. తనిఖీలు ముమ్మరం

**కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ట్రాఫిక్ ఎస్సై రాజు**

**స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో పోలీసుల పటిష్ట నిఘా**

**పాత వాహనదారులు అలర్ట్.. పత్రాల రెన్యువల్ తప్పనిసరి, లేదంటే భారీ జరిమానాలు!**



రాజన్న సిరిసిల్ల జిల్లా, డిసెంబర్ 01: స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ట్రాఫిక్ పోలీసులు వేములవాడ పట్టణంలో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రధాన కూడళ్లు, అంతర్రాష్ట్ర మార్గాలపై చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా కరెన్సీ అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు కఠిన నిబంధనలను అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ రాజు మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహనదారులు 50,000కు పై మించి నగదును ఎటువంటి పత్రాలు లేకుండా తీసుకుపోవడం నిషేధమని స్పష్టం చేశారు. అంతకుమించి నగదు తీసుకువెళ్లాల్సి వస్తే, దానికి సంబంధించిన సరైన ఆధారాలు (రసీదులు, బ్యాంక్ పత్రాలు) తప్పనిసరిగా చూపించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను తప్పక పాటించాలని ఎస్ఐ రాజు కోరారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికల సామగ్రి, మద్యం, నగదు అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పోలీసులు తెలిపారు.పాత వాహనదారులు అలర్ట్: పత్రాల రెన్యువల్ తప్పనిసరి, లేదంటే భారీ జరిమానాలు!

ఎన్నికల తనిఖీలతో పాటు, మోటారు వాహన చట్టం నిబంధనల అమలుపై కూడా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా, కాలపరిమితి (వ్యాలిడిటీ) ముగిసిన వాహన పత్రాలు కలిగి ఉన్న వాహనదారులు తక్షణమే వాటిని రెన్యువల్ చేసుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ రాజు సూచించారు. మోటారు వాహన చట్టం-1988 సెక్షన్లు 39 మరియు 41 ప్రకారం, ప్రతి వాహనం రిజిస్ట్రేషన్ తప్పనిసరి. అలాగే, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలను ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాలి. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (RC), పొల్యూషన్ అండర్ కంట్రోల్ (PUC), ఫిట్‌నెస్ సర్టిఫికేట్ (వాణిజ్య వాహనాలకు), మరియు ఇన్సూరెన్స్ వంటి వాటి కాలపరిమితి ముగిసినట్లయితే, వాటిని వెంటనే రెన్యువల్ చేయించుకోవాలని ఆయన తెలిపారు. గడువు ముగిసిన పత్రాలతో వాహనం నడపడం శిక్షార్హం. ఇటువంటి వాహనాలను రోడ్లపై నడిపితే, మొదటిసారి పట్టుబడితే భారీ జరిమానా, రెండోసారి అంతకంటే ఎక్కువ జరిమానాతో పాటు వాహనాన్ని సీజ్ చేసే అధికారం పోలీసులకు ఉంటుంది. రోడ్డు భద్రత, చట్టాన్ని గౌరవించడం కోసం ప్రతి వాహనదారుడు తన పత్రాలను సరిచూసుకోవాలని ఎస్ఐ రాజు స్పష్టం చేశారు. లేనిపక్షంలో, మోటారు వాహన చట్టం ప్రకారం చలానాలు విధించబడతాయి. వాహనదారులు రవాణా శాఖ వెబ్సైట్ ద్వారా సులభంగా తమ పత్రాలను ఆన్‌లైన్‌లో రెన్యువల్ చేసుకోవచ్చని ట్రాఫిక్ పోలీసులు తెలియజేశారు.



## తిమ్మాపూర్ మార్పు కోసం బిజెపికి అవకాశం ఇవ్వండి

**కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి.**

**జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

తిమ్మాపూర్,డిసెంబర్ 01(వాయిస్ టుడే):తిమ్మాపూర్ గ్రామ అభివృద్ధి కోసం బిజెపికి అవకాశం ఇవ్వాలని, పార్టీ అభ్యర్థిగా సర్పంచ్ బరిలో నిలిచిన తక్కిటి దేవేందర్ రెడ్డిని గ్రామ ప్రజలంతా ఆశీర్వదించి గెలిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కోరారు.తిమ్మాపూర్ లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు పార్టీలో జాయిన్ అయ్యారు.ఈ చేరికల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి పార్టీలో చేరిన వారందరికీ కాషాయ కండువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు.మండల కేంద్రంగా,ఉన్న తిమ్మాపూర్ ఏలాంటి అభివృద్ధికి నోచుకోకపోవడం దారుణమన్నారు. గతంలో ఈ ప్రాంతం నుండి గెలుపొందిన కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులు తమ స్వప్రయోజనాల కోసం పని చేసుకున్నారే తప్ప, తిమ్మాపూర్ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసిన దాఖలాలు ఏమీ లేవన్నారు.మండల కేంద్రంగా, గ్రామపంచాయతీగా ఉన్న తిమ్మాపూర్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. నేడు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని తెలిపారు. తిమ్మాపూర్ దశ దిశ మార్పు బిజెపితోనే సాధ్యమని,అందుకే జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి తరపున బరిలో నిలిచిన తక్కిటి దేవేందర్ రెడ్డిని గ్రామ ప్రజలు బలపరిచి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర , బిజెపి నాయకులు మాజీ ఎంపిటిసి ఎడ్ల జోగిరెడ్డి,డిష్ రవి,రాజేందర్ రెడ్డి,రామ్ రెడ్డి,తక్కిటి మధుసూదన్ రెడ్డి,నారాయణరెడ్డి, రాజశేఖర్ రెడ్డి,మనోహర్ రెడ్డి,క్రాంతి కుమార్ రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి, మదన మహేష్ చంద్ర ,కొండ నాగరాజు,కసాడి కుమార్,అనిల్ పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు: ఎస్సై




రామకృష్ణాపూర్ డిసెంబరు 1 (వాయిస్ టుడే): ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా సోషల్ మీడియాలో ఎవరైనా రెచ్చగొట్టే వాక్యాలు పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని రామకృష్ణాపూర్ ఎస్సై జి.రాజశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, అసత్య ప్రచారాలు, వ్యక్తిగత దూషణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు సృష్టించిన వారిపై ఎలక్షన్ కేసులు నమోదు చేస్తామన్నారు. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో పోలీసు వారు చెప్పిన నియమాలు పాటించాలని, ఎన్నికల ర్యాలీలకు అధికారుల అనుమతి తీసుకున్న తర్వాతే ప్రచారం చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీలకు అతీతంగా జరుగుతాయి కావున వ్యక్తిగత విమర్శలు చేయకుండా అభ్యర్థులు పోలీసులకు, ప్రజలకు సహకరించాలని ఎస్సై కోరారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 01: శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజులు (డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్దదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 27 ఫిర్యాదులు స్వీకరణ.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 01: ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



## బుద్ధవనములో ధ్యాన కార్యక్రమం

నాగార్జునసాగర్, డిసెంబర్,1 వాయిస్ టుడే ప్రతినిధి: అంతర్జాతీయ పర్యాటక బౌద్ధ కేంద్రం బుద్ధ వనములో ప్రతి ఆదివారం ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుద్ధ వనం మహాస్థూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో దమ్మ నాగర్జున విపష్యన కేంద్రం వాలింటర్ల చే ఈ ధ్యాన శిక్షణా తరగతుల కార్యక్రమం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం 11: 30 నిమిషముల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి 3.30 నిమిషముల వరకు ధ్యాన తరగతులు నిర్వహిస్తామన్నారు.

ధ్యానం చేసుకునేవారు కేటాయించిన సమయంలోపు ధ్యాన మందిరంలోకి చేరుకొని, ధ్యానం ముగిసేవరకు ఉండాలని, ఈ అవకాశాన్ని బుద్ధవనం సందర్శకులు వినియోగించుకోవాలని వారు కోరారు. ధ్యాన మందిరంలో ధ్యాన కార్యక్రమం కొనసాగుతున్నంతసేపు సందర్శకులు, బుద్ధవనం లోని ఇతర ప్రదేశాలను, సందర్శించాలని, ధ్యానం జరిగే 30. నిమిషాలు మాత్రమే మహాస్తూపం లోనికి సందర్శకులను అనుమతించరని ఈవిషయంలో సందర్శకులు సహకరించాలని కోరారు.

## సోషల్ మీడియాలో విమర్శల పోస్టులు పెడితే చర్యలు తప్పవు

**ఎస్సై ఎం. విక్రమ్**




వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా డిసెంబర్ 1 : (జడ్చర్ల)నవాబు పేట్ మండల ప్రజలకు ముఖ్య గమనిక ఎన్నికల సమయంలో గ్రామాలలో వాట్సాప్ ,ఫేస్బుక్, ఇన్స్టాల్ గ్రామ్ మొదలైన సోషల్ మీడియా వేదికల్లో ఒక వర్గం మీద మరొక వర్గం రెచ్చగొట్టే విధంగా పోస్టులు మరియు ఒకరిపై ఒకరు, పోస్టులు, వీడియోలు పెడితే పెట్టిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. అదే విధంగా వాట్సాప్ గ్రూప్స్ పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్ల పై కూడా చర్యలు తీసుకోబడతాయి. ఎన్నికల సమయంలో శాంతి భద్రతల కోసం ప్రజల సహకరించాలి. ఎస్ఐ ఎం .విక్రమ్ మీడియా ద్వారా తెలిపారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**జిల్లా ఎస్పీ డీ.జానకి**



మహబూబ్నగర్ జిల్లా ( వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 1 : పాలమూరు పరిధిలో శాంతి భద్రతలు సమర్థంగా కొనసాగేందుకు డిసెంబర్ 01 నుండి డిసెంబర్ 31 వరకు పోలీస్ యాక్ట్ - 1861 లోని సెక్షన్ 30, 30(ఎ) నిబంధనలు అమలులో ఉంటాయని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందువలన పోలీసు శాఖ ముందు అనుమతి పొందకుండా క్రింది కార్యక్రమాలు నిర్వహించడం కఠినంగా తప్పవు.ధర్నాలు,రాస్తారోకోలు,,నిరసనలు, ర్యాలీలు పబ్లిక్ మీటింగ్స్ సభలు పెద్ద ఎత్తున నిర్వహించే సమావేశాలు ప్రజలకు లేదా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చర్యలు, అశాంతి లేదా ఉద్రిక్తత సృష్టించే ప్రయత్నాలు, చట్టవ్యతిరేక కార్యక్రమాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. పాలమూరు ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు శాఖ చేపడుతున్న శాంతి భద్రత చర్యలకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.



## జర్నలిస్టుల మహా ధర్నాను విజయవంతం చేయాలి

నాగార్జునసాగర్ డిసెంబర్ 1 వాయిస్ టుడే ప్రతినిధిబీ జర్నలిస్టుల సమస్యలపై డిసెంబర్ 3వ తేదీన హైదరాబాదులోని సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించే మహా ధర్నా కు జర్నలిస్టులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ లో విలేకరులతో దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. కొత్త అక్రిడేషన్ కార్డులు, ఆరోగ్య బీమా, ఇంటి స్థలాలు తదితర సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన జర్నలిస్టుల సమస్యలు తీర్చలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. డిసెంబర్ 3వ తేదీన జరిగే మహా ధర్నాకు జిల్లావ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరూ తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాకాల నరసింహ, టీకే ప్రకాష్, రాజు, రవి, అప్పారావు, శివరాం ప్రసాద్ ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల కోసమే బహిరంగ సభ, శంకుస్థాపనలు

**అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితం**

**ఐలేని మల్లికార్జున్ రెడ్డి**



హుస్నాబాద్ (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 2 : సిద్దిపేట జిల్లాబీ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈ నెల 3వ తేదిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి కార్యక్రమాల పేరిట నిర్వహించే బహిరంగ సభ కేవలం సర్పంచ్ ఎన్నికల ప్రచారం కోసమే నిర్వహిస్తున్నట్టు హుస్నాబాద్ ప్రాంత బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలకు పూర్తికావస్తున్న ఈ రెండు సంవత్సరాల్లో హుస్నాబాద్ ప్రాంతానికి ముఖ్యమంత్రి అభివృద్ధి కార్యక్రమాల కోసం ఎందుకు రాలేదని ప్రశ్నించారు. గతంలోనే మంత్రి పొన్నం హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పేరిట నిధులు తీసుకొచ్చినామని చెప్పి పనులకు శంకుస్థాపనలు చేసినారన్నారు.తిరిగి అవే పనులకి అవే నిధులు కోసం ముఖ్యమంత్రి బహిరంగ సభ పెట్టి పనులకు శంకుస్థాపన చేస్తారని చెప్పుతున్నారని ఏద్దేవా చేశారు.మంత్రి పొన్నం సర్పంచ్ ఎన్నికల కోసమే గౌరవెల్లి ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారు తప్ప గౌరవెల్లి గురించి మంత్రి ఏనాడు ప్రత్యేక శ్రద్ధగా తీసుకొని పని చేయలేదన్నారు.ప్రాజెక్టు కాలువల పనుల కోసం దాదాపు 430 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చినామని గొప్పలు చెప్పుకున్నారని అవే నిధులు మళ్ళీ మంజూరు చేస్తారని ప్రకటిస్తున్నారన్నారు. హుస్నాబాద్ పట్టణంలో ప్రతి వార్డుకు 50 లక్షల నిధులచే శంకుస్థాపనలు చేసినారు,కానీ సంవత్సరం గడిచిన ఆ పనులు కొన్ని వార్డుల్లో పనులు కుడా ప్రారంభం చేయలేదన్నారు.అకాల వర్షాలతో పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందించలేదన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో గెలువడం కోసం అభివృద్ధి కార్యక్రమాల పేరిట జిల్లాల్లో ముఖ్యమంత్రి బహిరంగ సభలు పెడుతున్నారని, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఓడిస్తారనే భయం పట్టుకుందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఎప్పుడు నేరవేస్తారో ముఖ్యమంత్రి బహిరంగ సభలో చెప్పాలని డిమాండ్ చేశారు.గతంలోని హుస్నాబాద్ నియోజకవర్గాన్ని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అభివృద్ధి చేశారని, గౌరవెల్లి ప్రాజెక్టు 98శాతం పూర్తిచేశారాన్నారు.ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య,అయిలేని మల్లికార్జున్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎంఏ అన్వర్ పాషా,సూరంపల్లి పరశురాం, యాస శ్రీనివాస్,మేకల వికాస్ యాదవ్,బొజ్జ హరీష్,మల్కి రెడ్డి మోహన్ రెడ్డి,భూక్యా రాజు నాయక్ పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన ఐపీఎస్ విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్**

**ప్రిన్సిపల్ కృష్ణప్రియ**

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా డిసెంబర్-01 వాయిస్ టుడే: రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి పదిహేడు సంవత్సరాల బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలలో సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సి హెచ్ ఖుషి, ఎండి అష్రఫ్, బి మణికంఠ, జి సుశాంత్ లు జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ఈనెల ఒకటవ తేదీ నుండి మూడవ తేదీ వరకు ఖమ్మం లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.వీరి ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడల వల్ల విద్యార్థులు బంగారు భవిష్యత్తును నిర్మించుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, శివ, సతీష్, మమత విద్యార్థులు పాల్గొన్నారు..

## పోయిన మొబైల్‌ను ట్రేస్ చేసి బాధితునికి అప్పగించిన సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా డిసెంబర్-01 వాయిస్ టుడే: పోగొట్టుకున్న ఫోన్ ని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి అప్పగించిన సుల్తానాబాద్ పోలీసులు సుగ్లాంపల్లి గ్రామానికి చెందిన చిట్టవేణి లచ్చయ్య యాభై సంవత్సరాలు అనే వ్యక్తి ఫోన్ పోగొట్టుకోవడం తో సుల్తానాబాద్ పోలీసు వారికి కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి సోమవారం సుల్తానాబాద్ పోలీసులు బాధితునికి ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ ఎస్సై పి చంద్రకుమార్ మాట్లాడుతూ, ఎవరైనా సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా,దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని, ఇట్టి అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని, తెలిపారు.అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్,అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని తెలిపారు..

## సమాచార హక్కు చట్టానికి స్పందన కరువు

**అధికార నిర్లక్ష్యం నెలల తరబడి సమాచారం ఇవ్వని అధికారులు**

**సమాచారం అడిగితే అధికారి దురుసుగా సమాధానం**



హుస్నాబాద్ , వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 2 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా తనకు కావలిసిన సమాచారం ఇవ్వడం లేదని రెవిన్యూ అధికారులపై తీరుపై నిరసనగా అక్కన్నపేట మండలం కేశ్వాపూర్ గ్రామానికి చెందిన కాందారపు రమేష్ చార్యులు కార్యాలయం ముందు నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.అనంతరం రమేష్ చార్యులు మాట్లాడుతూ తనకు కావలిసిన సమాచారం కొరకు సమాచార హక్కు చట్టం కింద సమాచారం గత 11 నెలల క్రితం అడిగానని కానీ ఎన్నిసార్లు కార్యాలయం చుట్టూ తిరిగిన సమాచారం ఇవ్వడం లేదని అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.దీంతో విసుగు చెందిన రమేష్ చార్యులు సోమవారం రోజున రెవెన్యూ అధికారుల తీరుపై నిరసనగా తహసీల్దార్ కార్యాలయం ముందు నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు.దింతో వెంటనే రెవిన్యూ అధికారులు స్పందించి తనకు కావలసిన సమాచారాన్ని దరఖాస్తుదారునికి వెంటనే అందజేశారు.



## ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబంలో సంతోషం

**సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ నందారం గిరిధర్ రెడ్డి**

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల రెడ్డి**

ఝరాసంగం (వాయిస్ టుడే) డిసెంబర్ 1: జహీరాబాద్ మండలం అనే గుంట గ్రామంలో చనగపల్లి సునీత రవి దంపతులకు సంబంధించిన మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ నందారం గిరిధర్ రెడ్డి మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల రెడ్డి మాజీ టి జి ఐ డి సి కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకుల వెంట జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నరసింహా రెడ్డి మరియు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పి నాగిరెడ్డి గ్రామ నాయకులు పొగాకు నాగిశెట్టి నరేష్ కుమార్ మైనదిన్ పటేల్ భీమయ్య బి మల్లికార్జున్ నరసింహా యాదవ్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన హుస్నాబాద్ అభివృద్ధికి కొత్త దిశ

**బహిరంగ సభ విజయవంతం కోసం ఏర్పాట్లు వేగవంతం**

**హైదరాబాదుకు దేశంలోనే మంచి భవిష్యత్తు**



వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 2 హుస్నాబాద్ ప్రతినిధి : హుస్నాబాద్ లో ఈనెల 3 వ తేదీన జరిగే ముఖ్యమంత్రి రేవంత్ పాల్గొననున్న బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్,అధికారులు ,ఇతర ముఖ్య నేతలు.. సభకి ఏర్పాట్లు వేగవంతం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం ముఖ్యమంత్రి పర్యటన తో హుస్నాబాద్ లో కొత్త ఉత్సాహం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్న మంత్రి పొన్నం ప్రభాకర్

మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ 3 వ తేది ఎన్నికల్లో గెలిచి 2 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి , మంత్రులు, శాసన సభ్యులు ఇక్కడికి వస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కి సంబంధించిన సమావేశం.. సిద్దిపేట ,హనుమకొండ జిల్లా ల వాళ్ళు కూడా వస్తారు.. ఈ మీటింగ్ విజయవంతంగా జరగడానికి అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్న..గ్రామాల నుండి స్వయంగా సభకు వస్తామని వాళ్ళే కోరుతున్నారు..

తెలంగాణ లో అభివృద్ధి చేయడానికి కోర్ అర్బన్ , రీజియన్ ,సెమీ అర్బన్ రీజియన్ ,రూరల్ ఏరియా లుగా విభజించి ప్రత్యేక ప్రణాళికల ద్వారా ఒక విజన్ తో ముందుకు పోతున్నాం/ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు ప్రేమతో ఆప్యాయత తో ఎక్కడికి వస్తారు.. గ్రామాల్లో ఎన్నికల కోడ్ ఉంది మేము ఏర్పాట్లు చేయడం లేదు వాళ్ళే వస్తున్నారు.. హుస్నాబాద్ సభలో ముఖ్యమంత్రి విద్యా, వ్యవసాయం ,ఉపాధి కి ప్రధాన్యత ఇస్తారు.. ముఖ్యమంత్రి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు..

ముఖ్యమంత్రి పర్యటన హుస్నాబాద్ మరింత అభివృద్ధికి తోడ్పడుతుంది.. ఎన్నికల కోడ్ ఇబ్బంది లేకపోతే గౌరవెల్లి భూ నిర్వాసితులకు చెక్కులు పంపిణీ చేస్తా మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధి చేస్తూ రైజింగ్ తెలంగాణ రైజింగ్ తో అన్ని అంశాలు ప్రణాళికలతో ముందుకు తీసుకుంటుంది. హైదరాబాద్ మంచి వాతావరణం భౌగోళికంగా ,నీటి సౌకర్యాలు ,రోడ్లు , ఎయిర్పోర్ట్, రవాణా,కాలుష్య రహిత నగరంగా మౌలిక సదుపాయాలు దేశంలో నివసించడానికి సంవత్సరం పాటు ఉండే అన్ని నగరాల్లో హైదరాబాద్ కి మంచి భవిష్యత్ ఉంది.. అందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రణాళికతో పోతుంది.

గతంలో చంద్రబాబు నాయుడు 2020 విజన్ తో వెళ్ళారు .. కేసీఆర్ చెప్పిన బంగారు తెలంగాణ విజన్ చెప్పిన కవిత అన్నట్టు బంగారు తెలంగాణ వాళ్ళ ఇంటి నుండి బయటకు రాకపోవచ్చు.. ఇప్పుడు మేము 2047 విజన్ తో ముందుకు పోతున్నాం.. దేశానికి తెలంగాణ దిక్సూచి లాగ అభివృద్ధి చెందేలా కార్యాచరణ తీసుకుంటాం. తెలంగాణ ను మూడు భాగాలుగా చేసుకొని అర్బన్, సెమీ అర్బన్, రూరల్ లుగా అభివృద్ధి జరగాలని ఆలోచన మా ప్రభుత్వానికి ఉంది. హైదరాబాద్ తెలంగాణ అన్ని రంగాల్లో ముందంజలో ఉండడానికి జరుగుతున్న ప్రయత్నం అందరు సహకరించాలి ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిత్తారి రవీందర్ గంపల శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మమార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి వైస్ చైర్మన్ బంక చందు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 1 : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో, దాక్కు సహకారంతో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య అధికారి డా. తుకారం రాథోడ్ మాట్లాడుతూ హెచ్‌ఐవీ వంటి హెపటైటిస్-బి, హెపటైటిస్-సి కూడా రక్తం ద్వారా వ్యాపించే వ్యాధులేనని, యువతలో డ్రగ్స్ వాడకం పెరగడం ఆందోళనకారణమని, వివాహానికి ముందు జాతకాలు కాదని, హెచ్‌ఐవీ స్థితిని తెలుసుకోవడం ఎంతగానో అవసరమని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ హెచ్‌ఐవీ స్థితిని తెలుసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు.అడిషనల్ రాజమల్లు, ఎస్ పి ఎల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ప్రతి వ్యక్తికి తప్పనిసరి అని, “ఎవరి హెల్త్ వారు” అన్న భావనతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి అని సూచించారు.డా. సైదులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో మొబైల్ ఫోన్ వినియోగం అధికంగా ఉన్న తరుణంలో, హెచ్‌ఐవీపై సరైన అవగాహన కలిగి చదువులో ఉన్నతస్థాయికి చేరాలని సూచించారు.

ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్ డా. తేజస్విని మాట్లాడుతూ: హెచ్‌ఐవీ సోకి చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవలు, అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సురక్షిత లైంగిక సంబంధాలు, సురక్షిత రక్త మార్పిడి, ఒకరు వాడిన సూదులు/సిరంజీలను మరొకరు వాడకూడదని, టాటూలు వేయించుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. హెచ్‌ఐవీ అంటుకునే వ్యాధి కాదని, ఇది అంటించుకునే వ్యాధి అని అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ 20 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది.

అదేవిధంగా అవగాహన బృందం తమ ప్రదర్శనతో ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ నియంత్రణ కార్యకలాపాల్లో సేవలందించిన వారికి మెమెంటోలు ప్రదానం చేయడం జరిగినది. కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్వో డా. సైదులు, అడిషనల్ డిస్టిక్ట్ జడ్జి ఎం.రాజమల్లు, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ లక్కినేని సత్యనారాయణ, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రమేష్, ఆర్ట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజస్విని, టిబి ప్రోగ్రాం ఆఫీసర్ డా. పుల్లారెడ్డి, ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.మధువరన్, వైద్య సిబ్బంది, కాలేజీ సిబ్బంది, కళా జాతర బృందం, ఎలక్ట్రానిక్ మీడియా ఎస్ ఎస్ కె డి ఎస్ ఆర్ సి టి పి సి టి డి ఎ పి సి యు సిబ్బంది, ఎన్జీవోస్ పాల్గొన్నడం జరిగింది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 1: పాల్వంచ,నవభారత్ లోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు పోలీసు అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు.అదనపు ఎస్పీ-01, డీఎస్పీ-05,సిఐలు-30,ఎస్సైలు-62,ఏఎస్ఐ/హెడ్ కానిస్టేబుళ్ళు -300,హోంగార్డ్స్-160 మరియు 07 స్పెషల్ పార్టీలు,02 ఏఆర్ ప్లాటున్స్ మొత్తం 900 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును 15 సెక్టార్లుగా విభజించి,ఆయా సెక్టార్లకు డీఎస్పీలను ఇన్‌చార్జీలుగా నియమించడం జరిగిందన్నారు.ప్రత్యేక భద్రతా బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తాయన్నారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులను గమనిస్తే వెంటనే పై అధికారులకు తెలియజేయాలని ఎస్పీ అన్నారు.తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సమావేశంలో పాల్గొన్న అధికారులకు ఎస్పీ సూచించారు.

# దత్త జయంతికి దత్తగిరి ముస్తాబు

**- నేటి నుంచి శ్రీ దత్త, చండీ యజ్ఞం**

**- 4న దత్తాత్రేయ శ్రీ దత్త క్షేత్రానికి చేరుకోవాలి ఇలా...**

**- వేడుకలకు హాజరుకాను మంత్రి**



ఝరాసంగం (వాయిస్ టుడే) డిసెంబర్ 01: తెలంగాణ రాష్ట్రంలోనే దత్తక్షేత్రాలలో ప్రసిద్ధి చెందింది. ప్రకృతి రమణీయతల మధ్య వెలసిన సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మార్గశిర పౌర్ణమి ఈ నెల 4న దత్తజయంతి వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దత్తజయంతి సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి అవధూతగిరి, సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం పర్యవేక్షణలో ఈనెల 2, 3, 4 తేదీల్లో 21 యజ్ఞగుండాలతో దత్తయజ్ఞాలు, శ్రీచండీ హెూమం మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు అవధూతగిరి మహారాజ్, సిద్దేశ్వరనందగిరి పేర్కొన్నారు. యజ్ఞాల కోసం ప్రత్యేక యాగశాల ఏర్పాటు చేశారు. ఈ నెల దత్త జయంతి ఉత్సవాల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వేడుకలకు హాజరుకానున్నారు. వీరితో పాటు జహీరాబాద్ ఎంపీ, సురేష్ కుమార్ షెట్కర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, పీఠాధిపతులు హాజరుకానున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నలుమూలల నుంచి కాకుండా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తుల తరలిరానున్నారు. భక్తుల సౌకర్యార్థం పచ్చటి పందిళ్లు, తాగునీరు, భోజన వసతి, భక్తులకు దర్శనం కోసం క్యూలైన్లు ఏర్పాటు చేశారు. దత్తాత్రేయ మందిరం, జ్యోతిర్లింగాల మండపం, ఆత్రేయ మహర్షి, అనసూయ, గోమందిరం, రేణుకామాత మందిరాలకు రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరణ చేశారు. వైద్యాధికారి డాక్టర్ రమ్య ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఝరాసంగం ఎస్సై క్రాంతికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

**శ్రీ దత్త క్షేత్రానికి చేరుకోవాలి ఇలా...**

ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ ఆశ్రమానికి ఈ విధంగా చేరుకోవచ్చు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైపు నుండి వచ్చే వారు అదేవిధంగా కర్ణాటక మహారాష్ట్ర నుండి వచ్చే వారు జహీరాబాద్ చేరుకోవాలి. అక్కడి నుండి మాచునూర్ మీదుగా ఆటోలు, బస్సులు, బర్దిపూర్ ఆశ్రమానికి చేరుకోవచ్చు...పదుల సంఖ్యలో ఆర్టీసీ బస్సులు కర్ణాటక, మహారాష్ట్ర, బస్సులు జహీరాబాద్ కు రాకపోకలు సాగుతున్నాయి.